## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన దేవర్ల అనిల్

**- జీఎన్ఆర్ ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ ఎడ్మ హలరాజు**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి సమీపంలోని సీబీఎం కాలేజ్ క్రీడా మైదానంలో ఆగస్టు 26న నిర్వహించిన జూనియర్ సౌత్ జోన్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలో అచ్చంపేట పట్టణంలోని జీఎన్ఆర్ ఆదిత్య స్కూల్ విద్యార్థి దేవర్ల అనిల్ అత్యంత ప్రతిభ కనబరిచి ట్రై అథ్లెన్( సీ) అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎడ్మ హలరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబరు 19, 20 తేదీలలో హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ సింథటిక్ ట్రాక్ లో నిర్వహించబోయే 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పూజ, నరేష్, వినోద్ కుమార్ లను అభినందించారు కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టుపై పోలీస్ హెచ్చరిక

**జూరాల ప్రాజెక్టు సందర్శకుల రాకపోకల నిషేధం. - ఎస్సై: బి. సురేష్.**



**జూరాల :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వస్తున్న భారీ వరదల ఉధృతికి ప్రాజెక్టులో వరద నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం ద్వారా సందర్శకులకు రాకపోకలు నిషేధిస్తున్నట్లు ఎస్సై బి. సురేష్ తెలిపారు. ఆదివారం అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టు ను పోలీసు బృందం ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశానుసారంగా జూరాల ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సురేష్ హెచ్చరించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంత ప్రజలందరూ వర్షాల తాకిడికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జూరాల ప్రాజెక్టు నది పరివాహక ప్రాంతంలో మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్లరాదని హెచ్చరించారు. గద్వాల్ ప్రాంతాల నుంచి మరికల్, ఆత్మకూరు, మక్తల్, అమరచింత ప్రాంతాలకు వచ్చే ప్రయాణికులందరూ ఎలాంటి ప్రయాణం చేయరాదని ఎస్సై సురేష్ సూచించారు. జూరాల ప్రాజెక్టు చూడడానికి వచ్చే సందర్శకులు ఈ ప్రాజెక్టు వరకు రాకూడదని హెచ్చరిస్తూ నోటీస్ బోర్డులను ఉంచారు. సందర్శకులు అందరూ గమనించి అధికారులకు, పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ. జమీర్, హెడ్ కానిస్టేబుల్ పర్వతాలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముంచెత్తిన వాన... ఉప్పొంగిన వరద

**- ఆత్మకూర్ నుంచి కొత్తకోట కు ఆగిన రాకపోకలు**



**ఆత్మకూర్,మేజర్ న్యూస్:** ఆత్మకూర్ మండలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వానలకు వాగులు, చెరువులు ఉప్పొంగాయి. జూరాల ప్రధాన ఎడమ కాలువ పరిధిలోని పంట పొలాలు నీటమునగగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందిపడ్డారు. భారీవరద తాకిడికి సరళ సాగర్ ప్రాజెక్టు సైఫన్ ఓపెన్ కావడంతో కొత్తపల్లి బ్రిడ్జి రహదారి పై నుంచి వరద పోటెత్తడంతో ఆత్మకూర్ నుంచి కొత్తకోటకు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ఆత్మకూరు మండలం మూలమల్ల చెరువు అలుగు ఉప్పొంగడంతో మూలముళ్ల నుంచి ఆత్మకూరుకు వచ్చే రాకపోకలు స్థంభించిపోయాయి. కాగా మూలమల్ల అలుగు చెరువుపై కాజ్ వే నిర్మించాలనే ప్రతిపాదన కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండడంతో మూలమల్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లెలను పట్టణాలకు అనుసంధానం చేసే విషయంలో వంతెనలు నిర్మించాలన్న డిమాండ్ పెరుగుతోంది.

## చెరువుల తలపించేలా పాఠశాల ప్రాంగణం



**అమరచింత, మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అమరచింత మున్సిపాలిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చెరువుల తలపించేలా వరద నీటితో నిండుకొని ఉంది. పాఠశాల ఆవరణలో వరద నీటితో నిండుకొని ఉండడం ద్వారా విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పాఠశాల ఆవరణ నిండుకున్న వర్షపు నీరు బయటకు వెళ్లడానికి ఎలాంటి దారులు లేక ఆవరణలో చెరువుల నీటితో నిండుకొని ఉన్నది. ఆదివారం సాయంత్రం పురపాలక అధికారులు జెసిపిని ఏర్పాటు చేసి పాఠశాల ముందర ఉన్న గంగిరెడ్డి కాంప్లెక్స్ దగ్గర ఉన్న కాలువను మట్టిని తోడేసి నీటిని పోయేటట్లు ఏర్పాటు చేశారు.

# రంగసముద్రం గేట్లు ఎత్తివేత

**- రంగసముద్రం రిజర్వాయర్ గేట్లు ఎత్తి క్రిందకు నీటిని క్రిందకు వదలిన ఎంపీ మల్లురవి , ఎమ్మెల్యే .!**





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాల వల్ల రంగసముద్రం రిజర్వాయర్ నిండుగా నీళ్లతో పరవల్లుతొక్కుతుంది. అట్టి రంగసముద్రం రిజర్వాయర్ నిండుగా నిండినందువలన దిగివన ఉన్న గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందని గుర్తించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మరియు వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , శ్రీరంగాపురం రంగసముద్రం రిజర్వాయర్ కు చేరుకొని రంగసముద్రం రిజర్వాయర్ గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో.. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ శ్రీరంగాపురం లిరంగసముద్రం రిజర్వాయర్ క్రింద ఉన్నటువంటి దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారికి ఎటువంటి సహాయసహకారాలు కావాలన్నా, అధికారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం అక్కడినుండి కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు మరియు మౌలికవసతులు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తాము అని ఇందులో..
డ్రైనేజీ వ్యవస్థ, ఫర్నిచర్ సదుపాయం, కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరలోనే ఇట్టి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మేఘా రెడ్డి హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో డి సి బి చేర్మెన్ మావిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ,వనపర్తి డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, శ్రీరంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, నాయకులు శ్రీహరి , మండల నాయకులు నరేందర్ రెడ్డి ,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమయ్య , మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న,పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు, రంజిత్ ,భాను ప్రకాష్ రెడ్డి మరియు జానంపేట విజయ్ కుమార్ రెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి మరియు శ్రీరంగాపూర్ గ్రామ,మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నరు.

## పాత పెన్షన్ సాధించేవరకు పోరాడతాం

**- జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ నాయక్**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** పాత పెన్షన్ సాధించేవరకు పోరాడతామని తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో అచ్చంపేట డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సిపిఎస్ విధానంను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ 01.09.2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం అమలులోకి వచ్చి%శీ%ది ఇది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెను శాపంగా మారి ఎటువంటి లాభాలు లేకుండా ఉద్యోగుల సొమ్ముకు భద్రత లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి షరతులు లేకుండా వేరే ఇతర ఆలోచనలు లేకుండా కేవలం పాత పెన్షన్ విధానం మాత్రమే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో వెంకటేష్, భూపతి ,గోవర్ధన్ , హనుమా, హర్యా, శంకర్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండరాదు

**- తహసిల్దార్ ఇబ్రహీం**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండరాదని కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం ప్రజలకు సూచించారు. ఆదివారం చైర్మన్ సత్యంతో కలిసి కల్వకుర్తి పట్టణంలోని ఎల్లికల్ రోడ్డులో మానస గార్డెన్ దగ్గర రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిని మళ్లించి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు, అదేవిధంగా మండల పరిధిలోని రఘుపతి పేట ప్రధాన రహదారిపై దుందుభి వాగు ఉధృతంగా ప్రవహించడంతో పరిశీలించారు, పోలీస్, గ్రామ పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు, అదేవిధంగా పట్టణంలోని పలు కాలనీలను పరిశీలించి ఇండ్ల చుట్టూ ఉన్న నీటిని జెసిబి సాయంతో తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు, అదేవిధంగా యంగంపల్లి గ్రామంలో దండోస్కర్ భగవాన్ ఇల్లు, తాండ్ర గ్రామంలో మమ్మద్ యూసుఫ్ ఇల్లు పాక్షికంగా కూలిపోవడంతో తహసిల్దార్ పరిశీలించారు, ఎవరికి ఇలాంటి ప్రాణనష్టం జరగలేదని ఆయన వెల్లడించారు, ప్రజలు అవసరమైతే గాని బయటికి వెళ్ళకూడదని సూచించారు, ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలించిన ఎంపీ ఓ వెంకటయ్య,



**పదర, మేజర్ న్యూస్ :** పదర, అమ్రాబాద్, మండలాలలోని అన్ని గ్రామాలలో ఆదివారం నాడు భారీ వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలించినట్లు పదర ఎంపీ ఓ వెంకటయ్య తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ ఆదేశం మేరకు నాగర్ కర్నూల్ జిల్లాను రెడ్ జోన్ లో ఉంచడం వల్ల జిల్లాలో అత్యధిక వర్షపాతం పదర, అమ్రాబాద్ మండలాలలో నమోదయిందని ఆయన అన్నారు, అయితే ఈరోజు పదర మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో ఎస్సీ కాలనీలో కూలిన ఇండ్లను పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు, ఇబ్బందులు ఉన్నటువంటి ఇంటి యజమానులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సిందిగా సూచించడం జరిగిందని ఆయన తెలిపారు, వర్షాల కారణంగా మంచినీళ్లు కలుషితమైనందున వేడి చేసుకుని తాగాలని, అదేవిధంగా వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు, భారీ వర్షానికి చెరువులు అన్ని నిండి అలుగులు వెళుతుండడంతో కుమ్మరోనిపల్లి కల్వర్టు వద్ద ప్రమాదవ స్థాయి లో నీరు పారుతుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడిందని, ఆ ప్రదేశంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు తీసుకునేందుకు పదర ఎంపీడీవో బాలచంద్ర సుజన్, పదర ఏఎస్ఐ బాలు నాయక్, అమ్రాబాద్ తాసిల్దార్ రావు అవసరమైన అవసరమైన సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని ఎంపీ ఓ వెంకటయ్య తెలిపారు.

## భద్రత చర్యలకు కట్టుదిట్టం చేస్తున్న గవర్నమెంట్ ఆఫీసర్స్



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ పదర ఉమ్మడి మండలాల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు సూచించినది ఏమనగా వాతావరణ శాఖ యొక్క ఆదేశం మేరకు మన జిల్లాను రెడ్ జోన్ లో ఉంచడం వల్ల మరియు జిల్లాలో అత్యధిక వర్షపాతం అమ్రాబాద్ పదర మండలాలలో నమోదు కావడం వలన అత్యధిక వర్షాలు కురిసి ప్రజల ఆస్తి పంటలు ఇల్లు జంతుజాలం నష్టపోయే అవకాశం ఉన్నందున ముందస్తుగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిందిగా కోరనైనది ముఖ్యంగా ఈరోజు పదర మండలంలోని వంకేశ్వరం గ్రామంలో ఎస్సీ కాలనీలో లో ఉన్నటువంటి ఇళ్లను పరిశీలించడం జరిగినది ఇబ్బందికరంగా ఉన్నటువంటి ఇంటి యజమానులు సత్వరమే గ్రామపంచాయతీ ద్వారా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సిందిగా సూచించడం జరిగింది మరియు వర్షాలు అత్యధికంగా ఉన్నందువలన ఆరోగ్యానికి సంబంధించి నీటిని వేడి చేసి చల్లార్చి నీళ్లను మాత్రమే తాగాలని మరియు వేడి వేడి ఆహార పదార్థాల స్వీకరించాలని గ్రామంలో టామ్ టామ్ ద్వారా తెలియజేయమని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగినది అంతేకాకుండా అన్ని చెరువులో నీరు నిండుగా ఉండి అలుగులు పాడడం వలన అమ్రాబాద్ పదర మండలాల మధ్య కుమ్మరోని పల్లి వద్ద కాజ్వే పై ప్రమాదకర స్థాయిలో నీ రు పారడం వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడినది అట్టి ప్రదేశంలో రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు తీసుకునేందుకు అమ్రాబాద్ ఎంపీడీవో బాలచంద్ర సృజన్ ఇలా ఈ మరియు పదరా ఎంపీ ఓ వెంకటయ్య తాసిల్దార్ అమ్రాబాద్ ఎస్.కె. రావూఫ్ పదరా ఏఎస్ఐ బాలు నాయక్ భద్రత చర్యలు చేపట్టడం జరిగింది.

## మనసున్న మహారాజు తాసిల్దార్ నాన్య నాయక్ సొంత నిధులతో దుప్పట్లు బెడ్ షీట్లు పంపిణీ .



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల బీసీ బాలికల వసతి గృహంను నవాబుపేట్ తాసిల్దార్ నాన్య నాయక్ 27 ఆగస్టు 2024 నాడు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. హాస్టల్లో చాలా సమస్యలను గుర్తించారు. 64 మంది విద్యార్థులకు రెండు బాత్రూంలే ఉండటం,హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉండడం,డోర్లు కిటికీలు సరిగ్గా లేకపోవడం, విపరీతమైన దోమల బెడద ఉండటం, మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు అందించకపోవడం వంటి సమస్యలను గుర్తించి వీటిపై నివేదికను కలెక్టర్ కు సమర్పిస్తానని చెప్పారు, కాగా అదే రోజు విద్యార్థులకు అవసరమయ్యే దుప్పట్లు,బెడ్ షీట్లను డోర్లు రిపేర్ వంటి చిన్న చిన్న మరమ్మత్తులను తన సొంత నిధులతో సమకూరుస్తానని విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు విద్యార్థినిల అందరికీ దుప్పట్లు బెడ్ షీట్లు అందించారు. తాసిల్దార్ నాన్య నాయక్ మానవతాదృక్పథం పట్ల విద్యార్థులు, గ్రామప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## నారాయణపేట జిల్లాలో అత్యధికంగా వర్షపాతం నమోదు

**నారాయణపేట మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాలో ఎడతెరిపి లేని భారీ వర్షం కురవడంతో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎడతెరపిలేకుండా భారీ వర్షం ముంచెత్తింది. ఉమ్మడి జిల్లాలో సగటున మొత్తం 5.12 మి.మీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 49.24మి. మీటర్ల వర్షం పడింది. అత్యధికంగా నారాయణపేట జిల్లాలో 61.8, మహబూబ్ నగర్-51.8, వనపర్తి- 50. 2, నాగర్ కర్నూల్- 49.4, జోగులాంబ గద్వాల-33.0 మి. మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. ఉమ్మడి జిల్లాలోని అన్ని చోట్ల ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయని ఆధికారులు తెలియజేశారు.

## మట్టి గోడల ఇండ్లతో వుండే వారు జాగ్రత్తగా ఉండాలి.. మున్సిపల్ కమిషనర్ శశిధర్..



**కోస్గి మేజర్ న్యూస్:** మట్టి గోడల ఇండ్లలో వుండే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోస్గి మున్సిపల్ కమిషనర్ శశిధర్ కోరారు. ఆదివారం పట్టణంలోని బహర్ పేటలో వార్డ్ కౌన్సిలర్ బాలేష్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బెజ్జు రాములు,పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్ లతో కలిసి పాత ఇళ్లను పరిశీలించారు.పట్టణంలో పాత ఇండ్లలో వుండే ప్రజలు జాగ్రత్తలు వహించాలని,ఏడ తెరిపి లేని వర్షాల కారణంగా ఇండ్లు దెబ్బతినే అవకాశం ఉందని,దానివల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అన్నారు.కులడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేయాలని కోరారు.

## అంగరంగ వైభవంగా అంజన్న ను పల్లకిలో ఊరేగింపు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో కొలువైయున్న ఆంజనేయస్వామికి శ్రావణమాసం 5వ చివరి శనివారం సందర్భంగా భక్తులు ఘనంగా స్వామివారిని పల్లకిలో ఊరేగించడం జరిగింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే శ్రావణమాసంలో శ్రీ అంజనేయ స్వామి వారికి సప్తంగం చేయడం ఆనవాయితీ. ఈసారి కూడా అదే మాదిరిగా శుక్రవారం రాత్రి అంతయు భజనా పాటలతో ఆటలతో స్వామివారిని ఏటి నీళ్లతో అభిషేకం చేసి ఎంతో భక్తి శ్రద్ధలతో అంజన్నను ధూప దీప నైవేద్యాలతో అలంకరించడం జరిగింది. శనివారం ఉదయం ఆంజనేయస్వామిని పల్లకిలో కూర్చుండ పెట్టుకుని భజన పాటలతో వీధి వీధిన శ్రీరామ జయ రామ శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయమని స్మరణాలతో ఊరేగింపుగ తిలకించడం ఆనందం, తర్వాత ఆంజనేయ స్వామిని పల్లకిలో ఊరేగించిన తర్వాత తీర్థ ప్రసాదాలు ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు మరియు యువకులు తదితరులు అందరూ ఘనంగా జరుపుకున్నారు.

## చంద్రఘడ్ లో ఇల్లు నే లమట్టం



**అమరచింత, మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అమరచింత మండల పరిధిలోని చంద్రఘడ్ లో పశు ల వెంకటమ్మ కు సంబంధించిన ఇల్లు పూర్తిగా పడిపోయింది. గత రాత్రి అర్ధరాత్రి పూట తల్లి కూతుర్లు నిద్రిస్తుండగా వర్షాలకు ఆ ఇల్లు పూర్తిగా పడిపోవడంతో తల్లి కూతుర్లు క్షేమంగా బయటపడ్డారు. ఆరోజు రాత్రి వారి ఇల్లు పడిపోవడంతో బంధువుల ఇంట్లో తల దాచుకున్నట్లు బాధితులు తెలిపారు. ఆదివారం అమరచింత తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు ఆ గ్రామానికి సందర్శించి పడిపోయిన ఇంటిని పరిశీలించారు. వర్షాలకు ఇల్లు పడిపోయిన బాధితులతో అధికారులు మాట్లాడి ప్రభుత్వపరంగా నష్టపరిహారం వచ్చేటట్లు చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### - వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. కె.



**ఐజ మేజర్ న్యూస్:** వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల గురించి జోగులాంబ గద్వాల జిల్లా లోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ మరియు ల్యాబ్ లను సందర్శించి ప్రైవేట్ హాస్పిటల్స్ నిర్వహించు నిర్వాహకులకు మరియు ల్యాబ్ టెక్నీషియన్లకు పలు సూచనలు చేశారు. ప్రైవేటు ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ కిట్ మెథడ్ టెస్ట్ ద్వారా టెస్ట్ చేసి మలేరియా, డెంగు, చికున్ గునియా, వ్యాధులను పాజిటివ్ గా డిక్లేర్ చేయరాదని , అదేవిధంగా కిట్ మెథడ్ టెస్ట్ ద్వారా పాజిటివ్ వచ్చిన కేసులను టి డి హబ్ ,పంపించాలని టీడీ హబ్ డెంగు కేసుకు ఈ ఎల్ ఐ ఎస్ ఏ టెస్ట్ చేసి, మలేరియా కేసుకు స్లైడ్ మెథడు ద్వారా, చికున్ గునియా కేసు ఆర్టిపిసిఆర్ టెస్ట్ చేసి ,ఈ టెస్ట్ లో పాజిటివ్ వచ్చిన కేసులను మాత్రమే పాజిటివ్ కేసులు అని గుర్తించి వారికి మాత్రమే క్వాలిఫైడ్ డాక్టర్లు చికిత్సలు అందించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ప్రైవేటు డయాగ్నొస్టిక్ సెంటర్లలో కచ్చితంగా టెస్టుల పేర్లు, ప్రైస్ లిస్ట్ డిస్ప్లే చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ప్రైవేటు హెల్త్ ఫెసిలిటీ లో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, బయో మెడికల్, సర్టిఫికెట్ ,పొల్యూషన్ సర్టిఫికెట్ డిస్ప్లే చేయాలని మరియు ఫైర్ సేఫ్టీకి సంబంధించిన సిలిండర్ ల్యాబ్ లో గోడకు ఫిక్స్ చేయాలని తెలిపారు ప్రతిరోజు జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ ప్రైవేట్ హాస్పిటల్స్ , నర్సింగ్ హోమ్స్, క్లినిక్స్, పాలి క్లినిక్స్, ల్యాబ్స్, డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు ప్రతిరోజు "సీజనల్ వ్యాధులకు" సంబంధించిన మలేరియా, డెంగు చికున్ గునియా , అక్యూట్ డయేరియా డిసీజెస్ కేసుల వివరాలను ప్రతిరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం అనెక్సర్-1 ఫామ్ ద్వారా పంపించాలని ఆదేశించారు. ప్రతి ప్రైవేటు హెల్త్ ఫెసిలిటీ నిర్వహించే నిర్వాహకులు అంద ప్రకారము రికార్డులను ఎస్ ఓ పి నిర్వహించాలని తెలిపారు. లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 రూల్స్ 2011 ప్రకారము చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రవేట్ హెల్త్ కేర్ ఫెసిలిటీస్ సందర్శనలో, అయిజ్జ మెడికల్ఆఫీసర్.డాక్టర్.విష్ణు, జిల్లా అపిడమేలజిస్ట్.సుమిత్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న. ఎంపీ హెచ్ ఈ ఓ ఓబులేష్ పాల్గొన్నారు.

## ఎడతెరిపి వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### - అమరచింతలో పడిపోయిన ఇండ్ల పరిశీలన చేసిన అధికారులు.



**అమరచింత, మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తూ ఆదివారం అమరచింత మున్సిపాలిటీలో తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, కమీషనర్ నూరుల్ నజీబ్, ఎస్సై బి. సురేష్ లు ప్రజలకు హెచ్చరిస్తూ పర్యటించారు. పట్టణంలోని 10 వార్డుల లోని ప్రజల ఇండ్ల దగ్గరికి వెళ్లి అధికారులు భారీ వర్షాల తాకిడికి ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకొని ఉండాలని సూచించారు. పట్టణంలోని ఒకటవ వార్డులో మట్టి ఇల్లు కూలిపోయిన బాధితుడు కాసిం ఇల్లును అధికారులు పరిశీలించారు. అలాగే నాలుగోవ వార్డులో సారమ్మ, మణెమ్మ ల ఇండ్లను పరిశీలించారు. పదోవ వార్డులో చేనేత కార్మికుల ఇల్లు కూలిపోయిన తిరుమల రామేశ్వరమ్మ ఇల్లును పరిశీలించారు. అలాగే మట్టి మిద్దెలలో నివసిస్తున్న ప్రజలకు తక్షణమే ఇండ్లను ఖాళీ చేసి మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో తల దాచుకోవాలని సూచిస్తూ బాధితులకు నోటీసులు పురపాలక అధికారులు ఇచ్చారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అతలాకుతలమవుతున్న ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకొని బయటకి రాకుండా ఉండాలని అధికారులు హెచ్చరిస్తూ తిరిగారు. ఈ కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ జిఎస్ గోపి., ఆర్ ఐ. గోపాల్, ఎంపీఓ. నరసింహయ్య, పోలీస్ సిబ్బంది, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారీ వర్షాలు నేపథ్యంలో ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. ఆదివారం ఎర్రవల్లి మండల కేంద్రం లోని బీచ్ పల్లి పుష్కర్ ఘాట్ వద్ద కృష్ణ నీటి ఉదృతి మరియు షేక్ పల్లి వాగు పరిసర ప్రాంతాల్లో పరిస్థితిని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల కారణంగా బీచ్ పల్లి పుష్కర్ ఘాట్ దగ్గర నీటి మట్టం పెరిగినందున, ప్రజలను నీటి లోకి రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పుష్కర్ ఘాట్ వద్ద మత్స్యకారులు చేపల వేటకు వెళ్లడం నిలిపివేయాలని కలెక్టర్ సూచించారు. పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, మరియు ఇతర అన్ని అధికార విభాగాల అధికారులు సమన్వయం తో పని చేసి ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించాలన్నారు. ఎక్కడ ఏం జరుగుతుందో వెంటనే తెలియజేయడానికి సంబంధిత అధికారులందరూ కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఎర్రవల్లి సమీపంలో లోని వాగును సందర్శించారు. ఎర్రవల్లి నుండి ఐదు గ్రామాలకు షేక్ పల్లి, దువాస్ పల్లి, బీ వీరాపురం, ససనూల్, మరియు కరుపాకుల గ్రామాలకు వెళ్లే వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని, ఎర్రవల్లి స్టేజ్ దగ్గర సూచికల బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆర్ అండ్ బి అధికారులకు అవసరమైన నిర్మాణాలు అత్యంత వేగంగా చేపట్టాలని, ప్రత్యేకించి వాగులను మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వాతావరణ పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ధరణి, ఎం.పి.డి.ఓ అజర్ మోహి ఉద్దీన్, అలంపూర్ సి.ఐ రవి బాబు,ఆర్ అండ్ బి డి.వై ఈ.ఈ కిరణ్, తదితరులు,పాల్గొన్నారు.

## వాగులో నీటి ప్రవాహం తీవ్రమైంది.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వర్షం కారణంగా వాగులో నీటి ప్రవాహం తీవ్రమైందని, ఈ పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సూచించారు. గురువారం ఉండవెల్లి మండలంలోని మెన్ని పాడు వాగు వరద ప్రాంతన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాగును ఎవరూ దాటకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వాగు నీటి ప్రభావం, నీటి ఎత్తు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాహనాల రాకపోకలను నిషేధించి, ప్రజలకు సరైన ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని సూచించారు. వాగులకు దగ్గర లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని, పరిష్కారిస్తామన్నారు. వర్ష ప్రభావం తగ్గేవరకు, వాగు దాటవద్దని ప్రజలను ఆదేశించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ మనోపాడ్ మండలంలోని నారాయణపురం గ్రామంలో రైల్వే అండర్ పాస్ వద్ద నిలిచిన నీటిని పరిశీలించారు. ఈ సందర్భంలో అండర్ పాస్ దాటడం ప్రమాదకరంగా ఉంటుందని పేర్కొంటూ, అక్కడి నీటిమట్టాన్ని తగ్గించేందుకు మోటార్ పరికరాలు ఉపయోగించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, దీని శాశ్వత పరిష్కారాన్ని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు . ప్రజలు వర్షం ప్రభావం కారణంగా ఏ విధమైన ప్రమాదం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే అధికారుల సహకారం పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ, డిప్యూటీ తహసీల్దార్,తదితరులు పాల్గొన్నారు.

## వర్షం దాటికి కూలిన ఇల్లు...
## ఆదుకోవాలంటున్న బాధితుడు శంకర్ నాయక్...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** ఏకతాటిగా కురుస్తున్న వర్షానికి మండల పరిధిలోని కుర్వగడ్డ తండా లో పాత్లావత్ శంకర్ నాయక్ ఇల్లు కూలిపోయింది. దీంతో బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తన ఇంట్లో ఉన్న వస్తు సామాగ్రి మొత్తం నెల పాలయిందని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి తనను ఆదుకోవాలని శంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే ని కలిసి ధన్యవాదాలు తెలిపిన బెక్కెరి అనిత



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నూతనంగా నియామకం అయిన సందర్భంగా బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పనిచేయాలని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి సూచించారు.

## భారీ వర్షానికి అలుగు పారుతున్న చెరువులు
### - వర్షానికి తెగిపోయిన జంగం రెడ్డి పల్లి రోడ్డు
### - పగిడ్యాల్ గ్రామంలో కూలిన ఇల్లు



**గండీడ్ మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండల వ్యాప్తంగా చెరువులు పూర్తిగా నిండి అలుగులు పారుతున్నాయి. రెండు రోజుల నుండి కురిసిన వర్షానికి పగిడ్యాల్ గ్రామానికి చెందిన కర్రె వెంకటయ్య మట్టిమిద్దె కూలిపోయింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.ప్రభుత్వం ఆదుకొని ఇల్లు మంజూరు చేయాలని బాధితుడు కోరాడు.గండీడ్ చెరువు అలుగు పారడంతో భారీగా నీళ్లు గండీడ్ నుండి జంగం రెడ్డిపల్లి కి వెళ్లే రోడ్డుపై ప్రవహించడంతో రోడ్డు పూర్తిగా కోసుకుపోయి ప్రయాణించడానికి ఇబ్బందికరంగా మారిందని ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు కోరారు.వర్షానికి వరి పంట పూర్తిగా నీటిలో మునిగి భారీగా నష్టం జరిగింది అని రైతులు వాపోయారు.మండల వ్యాప్తంగా అన్ని చెరువులు పూర్తిగా నిండి అలుగులు పారుతున్నాయి.

## భారీగా కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం దోమల పెంట మధ్యలో కొండ చరియలు పెరుగుతున్న కారణంగా భక్తులకు మున్నూరు చెక్ పోస్ట్ బంద్





**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** విస్తారంగా కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం గాట్ రోడ్లో కొండ చర్యలు విరిగి పడుతున్నాయి అందుకు శ్రీశైలం వెళ్లే భక్తులకు మన్ననూరు ఫారెస్ట్ చెక్పోస్ట్ వద్ద శ్రీశైలం వెళ్లే భక్తులకు మన్ననూర్ చెక్ పోస్ట్ వద్ద రిటర్న్ కావాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి అని అమ్రాబాద్ సిఐ శంకర్ నాయక్ ఎస్ఐ రమేష్ ఒక ప్రకటన విడుదల చేశారు ఎందుకంటే శ్రీశైలం డ్యాం అతి సమీపంలో కొండ చర్యలు కురుస్తున్న వర్షాలకు విరిగి పడుతున్నాయి అందరూ జాగ్రత్తగా క్షేమంగా ఉండాలని చెప్పడం జరిగింది.

## నక్కరామయ్య కాలనీ దగ్గర కల్వర్టు నిర్మించండి:
### -మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం సమీపంలో వెలసిన నక్కరామయ్య కాలనీ దగ్గర వాగు పారుతుందని అక్కడ కల్వర్టు నిర్మించాలని మూడో వార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిలను కోరుతున్నారు. గతంలో ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోలేదని ప్రస్తుతం మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వాగు పొంగిపొర్లుతుందని వెంటనే అధికారులు స్థానిక ఎమ్మెల్యేలు స్పందించి వాగులో కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతున్నారు. అంతేకాక ఆ కాలనీ నుండి నారాయణపేటకు పాలు పెరుగు అమ్మేందుకు కాలనీవాసులు వస్తున్నారని వారికి రెండు రోజుల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని ఆమె కోరుతున్నారు.

## అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు...
### - ప్రజలను సూసించిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి...
### - తిరుమలగిరి కిచ్చ నాయక్ తాండ వెళ్లే రోడ్డు బ్రిడ్జినీ పరిశీలించిన అధికారులు...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సూచనల మేరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని బాలానగర్ మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమారి ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం బాలనగర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో, తండాలలో పర్యటించి పరిస్థితి సమీక్షించడం జరిగిందని తాసిల్దార్ తెలిపారు. తిరుమలగిరి నుంచి కిచ్చ నాయక్ తండా దేగవతాండలకు వెళ్లే రోడ్డు పై ఉన్న బ్రిడ్జి గుండా ప్రవహిస్తున్న వరద నీరును పరిశీలించారు. తాండలకు, గ్రామాలకు వెళ్లే రాకపోకలకు ఇబ్బందులు తలెత్తయమని తెలిపారు. వాతావరణ శాఖ ఇస్తున్న సూచనల మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దనీ అని సూచించారు అంతేకాకుండా విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలకు, వరద నీరు ప్రవహించే ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదని సూచించారు. ప్రభుత్వము జారీ చేసే ఆదేశాలు గమనించాలని తాహాశిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మండల ప్రజలను కోరారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
### - అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు. - అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేయండి. -జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల వలన జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉదృతంగా నీరు ప్రవహిస్తున్నందున జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అవసరమైన చోట ప్రజలకు సేవలు అందించాలని ఎస్పీ గారు ప్రత్యేక టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు సూచించారు. ఉద్ధృతంగా ప్రవహిస్తున్న నిరు రోడ్లపైకి చేరే అవకాశం ప్రవహిస్తున్నందున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, యువకులు, పిల్లలు సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండేవిధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి, కంట్రోల్ రూమ్ కి 8712670399 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు రోడ్లపైన, వంతెనల పైన, అలుగు పారుతున్న తదితర ప్రాంతాల వద్ద జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నరు.

## పెన్షన్ ను పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టాలి



**కోస్గి మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 1 2004 న పెన్షన్ విధానాన్ని రద్దు చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని విశ్రాంత ఉద్యోగ సంఘము నాయకుడు రఘునాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ ఉద్యోగ పెన్షనర్ జైంట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు పెన్షన్ విద్రోహ దినాన్ని జరుపుకున్నారు.వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 01 సెప్టెంబర్ 2004 నుంచి ఉద్యోగములో చేరిన ప్రతి ఉద్యోగికి, ఉద్యోగ విరమణ తర్వాత చెల్లించే పాత పెన్షన్ విధానానికి బదులుగా కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీమ్ ప్రవేశపెట్టడం సారి కాదన్నారు.కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తొలగించేటంత వరకు ఉద్యోగులమందరము సంఘటితమై పాత పెన్షన్ విధానాన్ని పొందే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు తెలంగాణ నాయకులు జిల్లా నాయకులు మహేష్ మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం వల్ల విరామం పొందిన ఉద్యోగులకు పెన్షన్, ప్రభుత్వం అందించే వయోవృద్ధుల పెన్షన్ కన్నా తక్కువగా అందుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోవిశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మల్లికార్జున్, తపస్ జిల్లా నాయకులు మల్లికార్జున్, పి ఆర్ టి యు టి ఎస్ మండల నాయకులు మధుసూదన్, టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు రాములు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘ పక్షాన కృష్ణ గౌడ్, టీఎన్జీవో పక్షాన రామ్ చందర్ మొదలగువారు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో శ్రీశైలం ఘాట్ రోడ్డు మూసివేత
### - శ్రీశైలం వెళ్లే ప్రజలకు హాజిపుర్ గ్రామంలో పునరావాస కేంద్రం ఏర్పాటు
### - అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అచ్చంపేట మండలంలోని హాజీపూర్ చౌరస్తా వద్ద వర్షాభావ పరిస్థితులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనంతరం వారు మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్ష చెయ్యడం జరిగింది మన్న నూర్ – శ్రీశైలం రహదారిపై భారీగా కొండ చర్యలు విరిగిపడి ఉండటం వల భక్తులకు శ్రీశైలం వెళ్లడానికి అనుమతి లేదు కాబట్టి వారికి హాజీపూర్ గ్రామంలో పునరావాస వసతి కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు అని సూచించారు నియోజక వర్గం వ్యాప్తంగా భారీ వర్షాల వల్ల చెరువులు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.

## కోస్గి మున్సిపల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మున్సిపల్ పరిధిలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందిని కోస్గి మున్సిపల్ చైర్ పర్సన్ కోడిగంటి అన్నపూర్ణ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.దీనికి తోడు మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తాన్నా నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు వహించాలని కోరారు. మున్సిపల్ పరిధిలో పెద్ద ఎత్తున చెరువులు కుంటలు నిండుతు,వాగులు పరుతున్నాయి. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లడం గాని మున్సిపల్ ప్రజలు చెరువుల వద్దకు వెళ్లడం చేయరాదని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటికి రావద్దు తెలిపారు. కాలనీలలో సమస్య ఉంటే వెంటనే మున్సిపల్ కమిషనర్ కానీ లేదా స్థానిక కౌన్సిలర్ కు కానీ సమాచారం ఇవ్వలని కోరారు.వర్షాల కారణంగా విద్యుత్ షాక్ సర్క్యూట్ అయ్యే అవకాశాలు వుంటాయని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.అదే విధంగా వర్షాల కారణంగా డ్రైనేజీ ల ను ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ చేయాలని అన్నారు.

## సామాజిక సేవలో గొప్ప మనసున్న మహారాజు వాగ్యనాయక్
### - అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కృషి చేస్తా - సామాజిక సేవాకర్త వాగ్యా నాయక్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ లో సామాజిక సేవలు చేస్తూ అభివృద్ధి పనులకు కృషి చేస్తున్నానని సామాజిక సేవాకర్త( గిరిజన నాయకుడు) వాగ్య నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ, గ్రామం ప్రవేశ సమీపంలో పెద్ద హనుమాన్ విగ్రహం నూతనంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఎస్సీ కాలనీలో ఉన్న ప్రజలు అడిగిన వెంబడే ఎల్లమ్మ దేవాలయం ముందు ధ్వజస్తంభం ఏర్పాటు చేశానని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం నూతన నిర్మాణం కోసం 200 గజాల స్థలం సొంత ఖర్చుతో ఇప్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఏటా గ్రామంలో గణేష్ విగ్రహాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు . నేను సంపాదించే దాంట్లో నేను కూడా పెట్టకుండా నిరుపేదలకు సేవ చేసి, సామాజిక సేవా కార్యక్రమంలో ఖర్చు పెట్టడం జరుగుతుందని తెలిపారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి నిరంతరము తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సామాజిక సేవ కర్త వాగ్య నాయక్ సేవలు గుర్తించి గ్రామంలో ఉన్న మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, చంద్రా నాయక్ ,రాజేందర్ రెడ్డి , గోపాల్ రెడ్డి చందు నాయక్ వాల్యా నాయాక్ గ్రామస్తులు , యువకులు, ఆయనను అభినందించారు.

## బండగొండలో వడ్ల వెంకటయ్య ఇళ్లలోకి చేరిన వర్షం నీరు



**నారాయణపేట మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని బండగొండ గ్రామంలో ఆదివారం పడుతున్న భారీ వర్షాల కారణంగా ఇంటిలోకి వర్షపు నీరు చేరుకుంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి వర్షం నీరు, మురుగు కాల్వల నీరు ఇళ్లలోకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని గ్రామస్థులు ఆవేదనను వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పక్కల నివాసం ఉంటున్న వడ్ల వెంకటయ్య ఇంటి లోపలికి వర్షం నీరు మొత్తం మురికి మురికిగా చేరి ఇల్లంతా దుర్గంధం గా మారిపోయిందిని , ఇంట్లో చేరిన నీరు ఎత్తిపోసే పరిస్థితి లేక పోవడంతో ఇల్లు చెరువు లాగా మారిపోయింది. వర్షపు నీరు చేరడం తో ధాన్యాలు తడిసి పోయి తినడానికి, పడుకోవడానికి వీలు లేకుండా అయిపోయింది. వెంటనే ఆధికారులు తక్షణనమే సహాయం అందించి ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరుతున్నారు.

## నేరడగం బ్రిడ్జి మరమ్మత్తు చేపట్టండి.
### మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నేరడగం గ్రామానికి మధ్య సంగం బండ ప్రాజెక్టు దిగువన ఉన్న నేరడగం రోడ్డు బ్రిడ్జి మరమ్మతు పనులను తక్షణమే చేపట్టి, ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తొలగించాలని మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి డిమాండ్ చేశారు. నేరడగం బ్రిడ్జి పై నుండి రాకపోకలు నిలిచిపోయిన నేపథ్యంలో ఆదివారం ఆయన సంగంబండ వద్ద బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. సంగంబండ ప్రాజెక్టుకు కేవలం 50 మీటర్ల దూరంలో ఉన్న ఈ రోడ్డు బ్రిడ్జి దిగువన గల పైపులు పూర్తిగా మట్టితో మూసుకుపోయినందువలన రహదారిపైకి నీరు చేరి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నదని ఆయన అన్నారు. బ్రిడ్జికి గల మొత్తం 16 పైపులకు గాను నాలుగు చోట్ల పైపులు పూర్తిగా మూసుకుపోవడం జరిగిందన్నారు. మిగతా చోట్ల సైతం పైపులు మట్టి కూరుకుపోయి నీరు దిగువకు వెళ్లేందుకు ఇబ్బంది ఎదురవుతున్నదని అన్నారు. దీంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తిన సమయంలో వరద నీరంతా బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తుండడంతో ప్రజలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఈ రహదారిపై ప్రయాణిస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి బ్రిడ్జికి మరమ్మత్తు చేపట్టాలని, పైపులలో కూరుకుపోయిన మట్టి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో నరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
### సీఐ జి.చంద్రశేఖర్



**మక్తల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజలు రానున్న రెండు రోజులు భారీ,అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తున్న%శీ%దున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పురాతన ఇండ్లలో వుంటున్న వారు క్రిష్ణ నది పరివాహక ప్రాంతంలో వుండేవారు సురక్షిత ప్రదేశాలలో వుండాలని ప్రజలు ఎవరు కరెంట్ స్తంభాలను గాని తాకకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి.భారీగా వర్షాలు కురుస్తున్నందున సంగంబండ రిజర్వాయర్ నాలుగు గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నందున నేరడగం బ్రిడ్జి దగ్గర నీటి ప్రవాహం ఉధృతంగా వుండడం వల్ల సంగంబండ, నేరడగం గ్రామ ప్రజలు అటువైపు ప్రయానించకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి.గోలపల్లి మంతంగోడ్ గ్రామాల మధ్యల ఉన్న వాగు కూడా పొంగి పొర్లడంతో ఈ రెండు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వుండే జాలర్లు కూడా ఎవ్వరూ చేపల వేటకు వెళ్లవద్దని.నదీ తీరంలో వుండే ప్రజలు ఎవ్వరూ స్టీమర్లను తీసుకొని నదిలోకి వెళ్లవద్దని సీఐ జి.చంద్రశేఖర్ హెచ్చరికలు జారీ చేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు గోవిందు నాయక్



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా వాతావరణ శాఖ ఆదేశాల మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబ్నగర్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు అంగోత్ గోవింద్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నపిల్లలు రైతులు వయోవృత్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలను , కరెంటు వైర్లను ముట్టుకోరాదని తెలిపారు. గ్రామాల ప్రజలు వాగుల దగ్గరకి వెళ్లరాదని సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ఉధృతంగా పారుతున్న వాగులు-నిండు కుండలా చెరువులు

**- పొంగి పొర్లుతున్న వాగులు- పలు గ్రామాలకు రాకపోకలు బందు**
**- వాగు ఉధృతి వల్ల పద్మనపల్లికి వెళ్లలేకపోయినా వైద్య సిబ్బంది అధికారులు**





**లింగాల, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా పారుతుండడంతో చెరువులు నిండుకుండలా జలకలను సంతరించుకున్నాయి. వాగులు ఉధృతంగా పొంగిపొర్లుతుండ దంతో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. వరద ఉధృతి వల్ల పద్మన్న పల్లికి వైద్య సిబ్బంది అధికారులు వెళ్లలేకపోయారు. మండల పరిధిలోని పద్మన్న పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ అని మహిళ జ్వరం వళ్ళు నొప్పులతో బాధపడు తున్నదని కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయం హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయడంతో ఆదివార వైద్య, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు లింగాల నుండి వాగు దాటి పద్మన్న పల్లి వెళ్లడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ తారాసింగ్, తాసిల్దార్ మాట్లాడుతూ పద్మన్నపల్లి గ్రామానికి వెళ్లే అన్ని మార్గాల్లో వాగులు దాటలేని పరిస్థితులు ఉండడంతో గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారితో ఫోన్లో మాట్లాడడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని కిరాణా దుకాణంలో ప్రజలకు అందుబాటు లో ప్రస్తుతానికి టాబ్లెట్స్ ఉంచడం జరిగిందని వెల్లడించారు. వర్షం తగ్గిన వెంటనే గ్రామానికి వెళ్లి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వారి వెంట ఎస్సై జగన్మోహన్ వైద్యాధికారి శివశంకర్ డిప్యూటీ తాసిల్దార్ పట్టాభి తదితరులు ఉన్నారు.కాగా భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. జనజీవనం స్తంభించింది. రాంపూర్ శివారులోని దౌతికుంట కట్ట తెగడంతో వరి ,పత్తి పంటలకు నష్టం వాటిలినట్లు రైతులు భాస్కరాచారి, నరేష్, ఏమయ్యా తెలిపారు. కుంటలు ఉప్పొంగుతుండగా వల్లభాపూర్ వారు లోని జమ్ము లమ్మ చెరువు నిండి అలుగు పారుతున్నది. వర్షాల వల్ల రాంపూర్ గ్రామంలోని తంగేళ్ల గడ్డలో నివాస ముంటున్న ఇండ్లకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నామని అలుగు లో బ్రిడ్జి నిర్మాణం చేపట్టా లని ప్రజలు కోరుతున్నారు. లింగాలలో ప్యారం లక్ష్మీనరసింహ ఇల్లు కూలి పోవడంతో నిరాశ్రయు లయ్యారు. ప్రభుత్వం తమకు ఆదుకోవాలని బాధితులు కోరారు. రాబోయ్యే ఇరువైనాలుగు గంటల్లో భారీ నుంచి అతిబారి వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి ప్రజలెవ్వరు అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటికి రావొద్దని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులు కోరారు.

## దంచి కొడుతున్న వానలు... నిలిచిన రాకపోకలు



**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి వానలు దంచి కొడుతున్నాయి. కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్రంతారాయం కలిగింది అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం ప్రాంగణంలో వరద నీరు అధికంగా రావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మిడ్జిల్ వెలుగొమ్ముల మధ్యలో ఉన్న దుందుభి వాగు ఉప్పొంగుతుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం స్పందించింది మండల కేంద్రంలోని మేలకుంట చెరువు ఉధృతంగా ఆలుగు పారడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి వరద నీరు ప్రవహించడంతో రోగులు నానా ఇబ్బందులకు గురయ్యారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పత్తి వరి పొలాలు నీట మునిగాయి పశువుల కాపర్లు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. అదేవిధంగా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల ప్రమాదంగా ఉండాలని భారీ వర్షాల సమయంలో ప్రతి ఒక్కరు వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని తడిసిన కరెంటు స్తంభాలు విద్యుత్ తీగలు ఇనుప స్తంభాలు తాకకుండా జాగ్రత్తగా ఉండాలని ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువుల వద్దకు వెళ్ళవద్దని మండల తహసిల్దార్ రాజు నాయక్ ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు ప్రజలకు సూచించారు.

## ఎడతెరపలేని వర్షాలకు ఒంగోరోనిపల్లి కల్ములోనిపల్లి లో ఇల్లు నేలమట్టం



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** రెండు రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాలకు అమ్రాబాద్ మండలంలోని వంగురోనిపల్లిపల్లి గ్రామానికి చెందిన జట్కా ఆనంద్ తండ్రి పేరు అంబయ్య గారి ఇల్లు పూర్తిగా నేలమట్టం కావడంతో ఆనందు దుఃఖసాగరంలో మునిగాడు ఇంట్లో ఉన్న వస్తువులు బియ్యము వంట సామాన్లు అన్ని పాడవడంతో కన్నీరు మున్నీరు అయితున్న ఆనందును ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు వాపోతున్నారు అదేవిధంగా అమ్రాబాద్ మండలం కల్ములోనిపాల్లి గ్రామానికి చెందిన జాల లోకేశ్వర్ తండ్రి పేరు ఎల్లయ్య లోకేశ్వర్ ఇల్లు పూర్తిగా కూలిపోయినది ఈ అకాల వర్షాలకు దెబ్బతిన్న ప్రజలందరినీ ప్రభుత్వం గుర్తించి వారికి సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు మండలంలో భారీగా పంట నష్టం జరిగినట్లు సమాచారం.

## శ్రీశైలం వెళ్లే వాహనాలు కొత్త గేటు వద్ద నిలిపివేత

**- శ్రీశైలం యాత్రికులు సహకరించాలని ఎస్ఐ కురుమూర్తి విజ్ఞప్తి..**



**వెల్దండ. మేజర్ న్యూస్ :** శ్రీశైలం యాత్రకు వెళ్లే వాహనదారులు, యాత్రికులు యాత్రను వాయిదా వేసుకొని పోలీసులకి సహకరించాలని వెల్దండ ఎస్సై కురుమూర్తి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శ్రీశైలంఘాట్ రోడ్డు మార్గంలో విరిగిపడుతున్న కొండ చర్యల కారణంగా జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు శ్రీశైలం వెళ్లే వాహనదారులను కొత్త గేటు వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలు నిలిపి వేస్తున్నట్లు ఆదివారం ఎస్సై కురుమూర్తి తెలిపారు. శ్రీశైలం రోడ్డు మార్గంలో పలు వాగులు వంకలు పొంగిపొర్లుతుండడం . ఘాట్ రోడ్డులో ప్రమాదకరంగా కొండ చర్యలు విరిగిపడడం వల్ల రోడ్డు మార్గంలో రాకపోగాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని అందువల్లనే శ్రీశైలం యాత్రికులు యాత్రను వాయిదా వేసుకుని సహకరించాలని కోరారు. ప్రస్తుతానికి శ్రీశైలం యాత్రను వాయిదా వేసుకుని వల్లి కొద్దిరోజుల సమయం తర్వాత శ్రీశైలం యాత్రకు బయలుదేరే విధంగా ఏర్పాటు చేసుకోవాలని యాత్రికులకు సూచించారు. యాత్ర వాయిదా వేసుకుని వర్షాలలో ఇండ్ల వద్ద కుటుంబ సభ్యులతో గడపాలని సూచించారు. చెక్ పోస్ట్ లో ఏ ఎస్ ఐ శ్రీనివాస్ . హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి.కృష్ణ. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బీసీల రిజర్వేషన్ నలబై రెండు శాతం పెంచాలి...

**- బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్....**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బీసీల రిజర్వేషన్ నలబై రెండు శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరుమీద చాలా హామీలు బీసీలకు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్ చైర్మన్ లలో కొత్తగా తెలంగాణ రాష్ట్రం నుండి 24 వేల మంది బీసీ ప్రజాప్రతినిదులు చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు, ఈ సమావేశంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ నాయకులు రమేష్ చారి, సదానందం గౌడ్, గంగాధర్ చారి, సైదులు యాదవ్, జగదీష్ తదితరులు ఉన్నారు.

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు బయటికి రావద్దన్నారు, ఆదివారం మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో ప్రధాన రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో అధికార యంత్రాంగం తో కలిసి పరిశీలించారు, రోడ్డు దాటడానికి వాహనాలకు ఇబ్బంది ఉండడంతో జెసిపి సాయంతో నీటి ఉధృతిని అరికట్టారు, ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు, ఆయన వెంట తహసిల్దార్ ఇబ్రహీం, సీఐ నాగార్జున, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామికి వెండి ఆభరణాల బహుకరణ



**అమరచింత, మేజర్ న్యూస్:** శ్రావణమాస ముగింపు సందర్భంగా ఆదివారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి కి గ్రామానికి చెందిన వడ్ల బాలరాజు, వడ్ల శ్రీధర్ లు 62 తులాల వెండి ఆభరణాలను సమర్పించుకున్నారు. శ్రావణమాసంలో ఆలయంలో ప్రతి ఏటా సప్తాంగా పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మురళీధర్ , బాల్ రెడ్డి తెలిపారు. ఆంజనేయ స్వామికి మొక్కుబడిగా దాతలు వడ్ల బాలరాజు, శ్రీధర్ లు వెండి కలశం, వెండి హారతి, శటగోపురం, వెండి తమలపాకులతో తయారుచేసిన వెండి వస్తువులను స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి సమర్పించుకున్నారు. ఆలయంలో రెండు రోజులపాటు సప్తాహ పూజలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి, సాలె శివుడు, గౌని రవి, వెంకటన్న, రామన్న, మణి వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజాపూర్ మండలం లో భారీ వర్షం
## పలుచోట్ల రహదారుల బంద్
## ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన అధికారులు



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆదివారం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు రహదారులపై వర్షం నీరు వెళు తుండడంతో అధికారులు ఆ రోడ్లను బంద్ చేయించి ప్రజలు ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా మరోచోట నుంచి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ప్రమాదకరంగా తయారైన నివాస గృహాలు, చెరువులను పరిశీలించారు. పాక్షికంగా కూలిన, ప్రమాద కరంగా వున్న గృహాల నుండి యజమానులను వారి బంధువులు, ప్రభుత్వ భవనాలు తదితర షెల్టర్ లోకి తరలించారు. ప్రజలకు సైతం అవసరం అయితే తప్ప బయటకి రా వద్దని సూచనలు చేశారు. ప్రభుత్వం, జిల్లా, మండల అధికారుల సలహాల సూచనల మేరకు నడుచుకోవాలని అలుగులు పారుతున్న చెరువుల వైపు, పాటు కాలువల వైపు వెళ్ళరాదని సూచించారు.

## బాధితులకుఅండగా ఉంటాం:
## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** భారీ వర్షాలకు ఇల్లు దెబ్బతిన్న బాధితులకు అండగా ఉంటాం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. గత రాత్రి మహబూబ్ నగర్ పట్టణం లో కురిసిన భారీ వర్షాలకు జగ్జీవన్ రాంనగర్ లో చాలా ఇండ్లకు నీరు రావడంతో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కి ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేయడంతో భారీ వర్షాలకు నిరాశ్రయులైన వారిని కమిటీ హాల్లో పునరావాసం కల్పించారు. నిరాశ్రయులైన వారికి పునరావాస కేంద్రం లో ఎమ్మెల్యే భోజనం అందించి భరోసా ఇచ్చారు. మీకు ఏ సమస్య వచ్చినా కంట్రోల్ రూం కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఆర్డీవో నవీన్, కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, బుద్ధారం సుధాకర్ రెడ్డి, బెజ్జుగం రాఘవేంధర్ తదితరులు ఉన్నారు.

## కూలిపోయిన ఇంటికి నష్టపరిహారాన్ని అందజేసిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణంలోని టిడి గుట్టలో కొన్ని రోజుల క్రితం ఎన్ లక్ష్మమ్మ కు చెందిన ఇల్లు కూలిపోవడం తో ప్రభుత్వం నుంచి వచ్చిన నష్టపరిహారాన్ని ఆదివారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రూ :95100/- నగదును బాధితులకు అందజేశారు. వర్షాలు తగ్గిన తర్వాత ఇల్లు మరమ్మతులు చేసుకోవాలి అని ఆయన లక్ష్మమ్మ కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఘన్సీరాం, నయాబ్ తహసీల్దార్ దేవేందర్, లక్ష్మమ్మ వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అడ్వకేట్ ఎర్రవల్ల రాములు కు అభినందన



జడ్చర్ల మేజర్ న్యూస్ : న్యాయవాది, సామాజిక సేవా కార్యకర్త ఎర్రవల్ల రాములును పలువురు నాయకులు అభినందించారు. ఆదివారం చెన్నై నగరం లోని భారతీయ విద్యా భవన్ లో జరిగిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం లో ఎర్రవాళ్ళ రాములుకు సోషల్ సర్వీస్ లో గౌరవ డాక్టరేట్ అవార్డు దక్కింది. యూనివర్సిటీ చైర్మన్ మానుయేల్, రిటైర్డ్ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సంపత్ కుమార్, రిటైర్డ్ జడ్జి వెంకటాచం, డాక్టర్ వాళ్లర్మతి, ప్రొఫెసర్ రజిని, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి అతిథులు గా హాజరయ్యారు. అవార్డు అందుకున్న రాములును జడ్చర్లకు చెందిన జిల్లా బహుజన నాయకుడు ఉమ్మడి ఆనంద్, జర్నలిస్ట్ డాక్టర్ బండి విజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్ రిటైర్డ్ ఉద్యోగి ముంతాజ్ ఉస్సేన్, అశోక్ మాదిగ, పలువురు అభినందనలు తెలిపారు.

## మట్టిమిద్దెల ప్రజలను అప్రమత్తం చేసిన వైస్ చైర్మన్



**అలంపూర్ మేజర్ న్యూస్:** తీవ్ర వర్షా బావ పరిస్థితులలో గత రెండు రోజుల నుండి పక్కన వర్షం కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మట్టిమిద్దలలో ఉన్న కూలడానికి సిద్ధంగా ఉన్న నివాసముంటున్న ప్రజలను అలంపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి అధికారులు ఆదివారం రోజు ప్రజలను అప్రమత్తం చేశారు . ఎడతెరిపి లేని వర్షం పడుతున్నందున మట్టి మిద్దెలలో ఉన్న ప్రజలు వెంటనే మట్టి గృహాలను కాలు చేసి ప్రశాంత వాతావరణంలోని అధికారులు ఏర్పాటుచేసిన వసతి గృహాలలో ఉండే ప్రజలకు వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి సూచించారు .మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులలో నివాసముంటున్న ప్రజలు వర్షా బావ పరిస్థితులలో బయటికి రాకూడదని అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావాలన్నారు. ప్రజలు విద్యుత్ స్తంభాల దగ్గర చెరువుకుంటలో రోడ్లపై గుంతలు పడిన ప్రదేశాలలో తదితర ప్రాంతాలలోకి వెళ్ళరాదు అన్నారు. ప్రధానంగా తుంగభద్ర నది పరిసర ప్రాంతాలలో కి వెళ్లకూడదని నది తీవ్రత ఎక్కువగా ఉన్నదని ప్రజలు గమనించి ఈ వర్షాభావ పరిస్థితులలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మున్సిపాలిటీలోని 10 వార్డులలో ఎవరికైనా ఇబ్బందులు కలుగుతే వెంటనే ఆయా మున్సిపాలిటీ వార్డు అధికారులకు లేదా రెవిన్యూ పోలీస్ అధికారులకు సమాచార అందించాలన్నారు. మున్సిపాలిటీలోని ఉన్న పది వార్డులలో వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి సిబ్బంది ప్రతి మట్టి మిద్దె ఉన్న ప్రజలను వారి ఇంటింటికి తిరిగి ప్రజలకు సూచనలు సలహాలు అందజేశారు. కూలడానికి సిద్ధంగా ఉన్న మట్టి మిద్దెలలో నివాసముంటున్న వారికి మున్సిపాలిటీ తరపునుండి అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని వెంటనే కూలడానికి సిద్ధంగా ఉన్న మట్టి మిద్దె ప్రజలు బయటకు వచ్చి తమ ప్రాణాలను కాపాడుకోవాలని వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వార్డు అధికారులు కృష్ణ ,రహీమతుల్లా ,నితీష్, షేక్షావలి ఉన్నారు.

## కృష్ణమ్మ ఉగ్రరూపంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు అతిభారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు రోజురోజుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు ఎగువన నిన్న నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 25 క్రస్ట్ గేట్లు తెరిచి దిగువకు నీటిని వదిలారు అలాగే ఇక్కడ కురుస్తున్న వర్షాలకు నీటి శాతం మరింత పెరిగి జూరాలకు 3,82,000 క్యూసెక్కుల నీరు వస్తుందని ఆదివారం సాయంత్రం జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. 45 గేట్లు తెరిచి 3,69,954 క్యూసెక్కుల నీటిని దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 17,964 క్యూసెక్కుల నీటిని ,ఆవిరి రూపంలో 45 కుడి కాలువ ద్వారా 290 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 430 , ఆర్డీఎస్ లింక్ కెనాల్ కు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8,415టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు 3,88,683 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

### - అవసరమైతే తప్పా.. బయటికి రావొద్దు, - యువ నాయకులు రాఘవేందర్ నాయక్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** కురుస్తున్న వర్షాలకు రాజాపూర్ మండలం మరియు సింగమ్మగూడ తాండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సింగమ్మగూడ తాండ రాఘవేందర్ నాయక్ సూచించారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలం తుపాన్ సందర్భంగా.. ఎడతెరిపి లేకుండా గత రెండు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అవసరమైతే తప్ప ఎవరు బయటికి రావద్దని, ప్రజలు సాధ్యమైనంతవరకు ఇళ్లలోనే ఉండాలన్నారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే చెట్ల క్రింద కూడా ఎవ్వరు ఉండకూడదన్నారు. వర్షం నీటికి ఉప్పొంగే డ్రైనేజీ కాలువలు, చెరువులు, వాగు వంకల వద్దకు ప్రజలు కానీ చిన్నపిల్లలు వెళ్లకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా కరెంట్ ఇనుప స్తంభాలు, పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోకుండా తల్లిదండ్రులు, మరియు పెద్దలు కూడా జాగ్రత్త పడాలని విజ్ఞప్తి చేశారు. గోరు వెచ్చని నీరు తాగుతూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని రాఘవేందర్ నాయక్ విన్నవించారు.

## భారీ వర్షాలు కురుస్తున్న వేళ... మండల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి..

### - రాజాపూర్ ఎస్ఐ రవి నాయక్



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణాలతోపాటు మండల కేంద్రాల్లోని కాలనీలలో వర్షపు నీరు రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లలోకి ప్రవహిస్తున్నాయని కాబట్టి రాజాపూర్ మండల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజపూర్ ఎస్ఐ రవి నాయక్ విజ్ఞప్తి చేశారు. శని, ఆదివారాల్లో అతిభారీ వర్షాలు కురుస్తున్నందున...డ్రైనేజీలు, నాళాలు, చెరువులు పొంగి ప్రవహిస్తున్న వేళ చిన్నారులు మరియు పెద్దలు ఎవరు కూడా అటు వైపు వెళ్లకుండా ఇంట్లో జాగ్రత్త పడాలని కోరారు. అందరు కూడా అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు కూడా చాలా తొందరగా వ్యాపిస్తున్న సందర్భంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు ఆరోగ్య నియమాలను కూడా పాటించాలన్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు గాను పురాతన ఇండ్లు, మట్టి గోడలు కూలే ప్రమాదం ఉంది కాబట్టి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ భారీ వర్షాలకు ఐరన్ కరెంటు పోల్స్ ని, వైర్లను ఎట్టి పరిస్థితుల్లో తాకవద్దని.. అలాగే ఇళ్లల్లో ఉండే స్విచ్ బోర్డులను కూడా సాధ్యమైనంతవరకు ఒక చిన్న కట్టె ముక్కతో ఆన్ ఆఫ్ చేయాలని... అలాగే రైల్వే వంతెనల కింద వర్షపు నీరు ఎక్కువగా చేరుతుందని... ప్రజలు.. ప్రయాణికులు గమనించి ఆ ప్రాంతం గుండా వెళ్ళకూడదని రాజాపూర్ ఎస్ఐ రవి నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నది ఉధృతిని పరిశీలించిన ఎంపీడీవో జానయ్య



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలో ప్రవహిస్తున్న కృష్ణ నది వరద ఉధృతిని ఎంపీడీవో జానయ్య ఆదివారం పరిశీలించారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి 1 లక్ష పై చిలుకు క్యూసెక్కుల నీటిని దిగువకు కృష్ణ నదికి నీటిని విడుదల చేయటంతో మండల కేంద్రంలోని పుష్కర ఘాట్ దగ్గర నది ప్రవాహాన్ని ఎంపీడీవో పరిశీలించి కృష్ణ గ్రామంతో పాటు కుసుమూర్తి,తంగిడిగి,గుర్జాల్,టైరోడ్,మురహరి దోడ్డి,ముదుమాల్ తదితర నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని, నదిలో పుట్టిల ద్వారా ప్రయాణం చెయకుడదన్నారు. యువకులు సేల్ఫీలు, విడియోలు, రీల్స్ కోసం నది దగ్గరకు వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని హెచ్చరించారు. మరో రెండు రోజుల పాటు భారి నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ఇండ్లలో తడి చేతులతో స్విచ్ బోర్డులను, కరెంట్ స్తంభాలను తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండలంలోని శిథిలావస్థకు చేరిన మట్టి ఇండ్లలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంటే సురక్షిత ప్రదేశాలకు చేరుకోవాలన్నారు. వర్షాల దృష్ట్యా ప్రజలందరు తగు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సూచించారు. మాజీ సర్పంచ్ రాధా మహదేవ్, గ్రామస్తులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా పేపర్ శ్రీనివాస్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మఫిషియల్ జర్నలిస్టు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా గుడిపల్లి శ్రీనివాస్ (పేపర్ శీనన్న) ఎన్నికయ్యారు. గుడిపల్లి శ్రీనివాస్ కు తెలంగాణ రాష్ట్ర, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం సూర్యాపేటలో జరిగిన టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నియామకాన్ని టీయు డబ్ల్యూజే ఐ జేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత అలీ ప్రకటించారు. కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల వైద్య, ఇండ్ల స్థలాల సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఐజేయు నాయకత్వం కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ, మాజీ అధ్యక్షుడు నగునూరి శేఖర్ పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నందున సోమవారం పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రయివేటు పాఠశాలలు సెలవు పాటించాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## రేపటి ప్రజావాణి రద్దు- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లాలోని చెరువులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ సందర్భంగా అధికారులు అత్యవసర విధుల్లో నిమగ్నమై ఉన్నందున సెప్టెంబర్ 2వ తేదీ సోమవారం జిల్లా, మండల స్థాయిలో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రజలు విషయాన్ని గమనించి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ఎవరూ రావొద్దని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని, మండల ప్రత్యేక అధికారులు వారి నిర్దిష్ట మండలాల్లోనే ఉండి మండల స్థాయిలో వివిధ విభాగాలతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## తెరుచుకున్న సరళసాగర్ సైఫన్లు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండలంలో గల సరళసాగర్ ప్రాజెక్టు గత మూడు రోజుల నుండి భారీ వర్షాల కారణంగా సరళ సాగర్ కు పైన ఉన్న కౌకుంట్ల, ఇప్రంపల్లి, జంగమయ్యపల్లి వాగులు పొంగిపొర్లడంతో భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడం వలన సరళ సాగర్ ప్రాజెక్టు 4 సైఫాన్లు తెరుచుకున్నాయి. ప్రపంచంలోనే ఆటోమెటిక్‌గా ఓపెన్ అయ్యాయి. సరళ సాగర్ ప్రాజెక్టు కు జలకళ సంతరించడంతో పర్యాటకుల తాకిడి మొదలయ్యింది. మదనాపురం, ఆత్మకూరు రాకపోకలు నిలిచిపోయాయి .సరళ సాగర్ చుట్టూ ప్రక్కల ప్రాంతాల మత్స్యకారులు, ప్రజలు పరిసర ప్రాంతాల అంచుకు రావద్దని మదనాపురం మండల తాసిల్దార్ అబ్రహం లింకన్, మదనాపురం ఎస్సై శేఖర్ రెడ్డి, ఆత్మకూరు సిఐ శివ కుమార్ పేర్కొన్నారు.

## అయోధ్య నగర్ జలమయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువులు కుంటలు నిండి అలుగులు పారుతూ వాగులు సాగుతున్నాయి ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అయోధ్య నగర్ కాలనీ నీటితో జలమయం అయింది కాలనీకి వెళ్లాలంటే మోకాళ్ళ లోతు నీళ్ళు ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇళ్ల నుండి బయటకు రావాలంటే ఇబ్బంది గల పరిస్థితులు ఏర్పడినట్లు కాలనీవాసులు తెలిపారు ఆ కాలనీ నుండి నీరు ఆర్ అండ్ బి రోడ్డు మీదుగా ప్రవహించింది.

### కూలడానికి సిద్ధంగా ఉన్న మట్టి మిద్దెల ప్రజలను అప్రమత్తం చేయండి



**ఐజా మేజర్ న్యూస్ :** జోగులంబా గద్వాల్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా %ూా% ఆదేశాల మేరకు అయిజ మున్సిపాలిటీలోని పలు వార్డ్ లలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో పడిపోవడానికి సిద్ధంగా ఉన్నా ఇండ్లను గుర్తించి పర్యవేక్షించి ఆ ఇంట్లో ఉండే వ్యక్తులను సురక్షితంగా ఉండే ప్రదేశానికి పంపించే ఏర్పాట్లు చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వి ఎం సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసులు, ఐజ తాసిల్దార్ ,పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దారు మరియు అయిజ %ూ×% విజయ్ భాస్కర్, మరియు మున్సిపల్ అధికారులు . ఓబీసీ కార్యదర్శి కౌన్సిలర్ సేక్షావాలి ఆచారి పాల్గొన్నారు.

## నేడు లక్ష బిల్వార్చన కార్యక్రమం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వినాయక్ నగర్ లో శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఈ రోజు అమావాస్య ఉన్నందున లక్ష బిల్వాచన కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి నాగరాజు అన్నారు. అన్నదాతలుగా శాసనసభ్యులు వాకిటి లలితమ్మ శ్రీహరి అన్నప్రసాద విస్తరణ చేస్తారని.మక్తల్ పరిసర గ్రామాల ప్రజలు ఈ లక్ష బిల్వార్చన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని అదేవిధంగా లక్ష బిల్వార్చన కార్యక్రమంలో పాల్గొనేవారు తాబండి, నారతో ఉన్న టెంకాయ, ఎర్ర రంగు బ్లౌజ్ తీసుకొని రావాలని వాకిటి నాగరాజు తెలిపారు.

## వ్యక్తి దారుణ హత్య







**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని శాసనల్ గ్రామంలో ఆదివారం వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన చోటుచేసుకుంది కోదండపురం ఎస్ఐ స్వాతికథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి శాసనల్ గ్రామానికి చెందిన సంజన 47తన ఇంటి నుండి పొలానికి పోతున్న వ్యక్తిని మార్గ మధ్యలో గుర్తుతెలియని వ్యక్తులు చెరుకు చేను లో నుంచి వచ్చి నాటు కొడవళ్ళతో దారుణగ హత్య చేశారు అన్నారు. సంఘటన స్థలాన్ని డిఎస్పి సత్యనారాయణ పరిశీలించారు. మృతునికి భార్య కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ప్రభుత్వ హాస్పటల్ కు తరలించమని తెలిపారు కుటుంబ సభ్యులఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఊక చెట్టు వాగుకు పోటెత్తిన ప్రవాహం

- అల్లిపూర్ బ్రిడ్జిపై నిలిచిన రాకపోకలు
- బ్రిడ్జిని సందర్శించిన భూత్పూర్ సి. ఐ. రామకృష్ణ .
- గొలుసుకట్టు కాలువ పొంగడంతో నీట మునిగిన వరి పంట
- ముసురు వర్షాలకు కూలిన మట్టి ఇల్లు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, చెరువు లలో నీటి ఉధృతి పెరిగి అలుగులు పారుతున్నాయి.ఆదివారం కోయిల్ సాగర్ 11 గేట్లు ఎత్తడంతో ఊక చెట్టు వాగు కు నీటి ప్రవాహంతో పోటెత్తింది.బండర్ పల్లి వంతెన అనుకొని నీటి ప్రభావం ఉధృతంగా ప్రవహించింది.వాగుకు ఇరువైపులా నీటి ఉధృతి కనిపించింది.అల్లిపూర్ బిజీ పై మూడు ఫీట్ల ఎత్తులో నీటి ప్రవాహం ఉండడంతో పోలీసులు రాకపోకలను నిలిపివేశారు.అక్కడ పోలీసులను బందోబస్తుగా ఉంచినట్లు ఎస్ఐ ఆర్ శేఖర్ తెలిపారు.ఊక చెట్టు వాగులో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మండల ప్రజలు వాగు సమీపంలోకి వెళ్లరాదని సూచిస్తున్నారు.మండల కేంద్ర సమీపంలోని గొలుసుకట్టు కాలువ పైనుంచి వరద నీరు పొంగడంతో సమీపంలోని సుమారు 50 ఎకరాలలో వరి పంట మునిగింది.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మట్టి ఇల్లు కూలుతున్నాయి.చిన్నచింతకుంటలో ఒకటి, మద్దూర్ లో ఒకటి, నెల్లికొండి లో ఒకటి మట్టి ఇల్లు కూలిపోయాయని తహసిల్దారు కృష్ణయ్య తెలిపారు.వడ్డేమాన్ సమీపంలోని మన్నే వాగు నీటి ఉధృతి తగ్గకపోవడంతో రెండవ రోజు రాకపోకలను నిలిపివేశారు.ఈ అకాల వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు తెలియజేశారు.

# కోయి సార్ ప్రాజెక్టు 13 గేట్లు ఎత్తివేత

- పర్యాటకుల తో సందడిగా మారిన ప్రాజెక్టు
- ప్రాజెక్టును సందర్శించిన ఎస్పీడీ జానకి
- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** జిల్లాలోని మధ్యతరాహ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు లో రోజు రోజుకు వర్షపు నీరు పెరగడంతో భారీ వర్షాలతో నేడు పెద్ద ఎత్తున ప్రాజెక్టులో నీరు పెరగడంతో 13 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి జానకి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి కోల్ సార్ ప్రాజెక్టుని సందర్శించి. భారీ వర్షాల కురవడంతో. ప్రాజెక్టు 13 గేట్లని తెరవడంతో జిల్లా ప్రవాహిని వర్షపు నిల్లకు కోయిల్ సాగర్ ప్రాజెక్టును సందర్శించరు. దేవరకద్ర మండలం లోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పూలు చల్లి, రెండో గేటు ద్వారా దిగువకు నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి,నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు ,జలకల సంతరించుకున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనపై భగవంతుడు ఆశీర్వాదం ఉండడం వల్ల సకాలంలో వర్షాలు కురవడం ,ప్రాజెక్టులు నిండడంతో ,రైతులు సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సేవలు అందించడానికి అధికార యంత్రంగాన్ని పూర్తిస్థాయిలో సన్నదం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి,కోనా రాజశేఖర్ .ప్రాంతా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే. జిఎంఆర్ ఆదేశంతో....కదిలిన అధికార యంత్రాంగం



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు... ఊక శెట్టి వాగు ఉధృత%శీ%గా ప్రవహించడం వల్ల గ్రామానికి సరఫరా అయ్యే త్రాగు నీరు మోటార్లు, ఫైఫ్ లు కొట్టుకు పోయాయి.చిన్న చింతకుంట మండల కేంద్రములో త్రాగునీరు ఇబ్బందిగా మారిందని స్థానిక నాయకులు ఎంఎల్ఏ జి.మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా....స్పందించిన ఎంఎల్ఏ. జిఎంఆర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం ఆర్డబ్ల్యూఎస్ ఈఈ పుల్ల రెడ్డి డి ఈ నాగరాజు ఏ ఈ రాజు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రావు తహసీల్దార్ సి. కృష్ణయ్య స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ .తో కలిసి ఊక శెట్టి వాగు లోని త్రాగు నీరు మోటార్లు,తెగిపోయిన పైప్ లైన్ పరిశీలించడం జరిగింది. ప్రత్యామ్నాయంగా ప్రత్యేక వాటర్ ట్యాంక్ ల ద్వారా మరియు మిషన్ భగీరథ ద్వార గ్రామానికి త్రాగు నీరు సరఫరా చేస్తామని తెలిపారు.అనంతరం గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న ,పడిపోయిన ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మహమూద్ . దేవరకద్ర నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ . మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.శేఖర్ ఎస్. అశోక్ , మైనార్టీ అధ్యక్షులు ఖాజా ,షకీల్, అహ్మద్, మన్సూర్, రహమత్, శివ, హరీష్,పాషా,కృపాకర్,రఘు,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**చారకొండ: మేజర్ న్యూస్ :** ఓవ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసకొంది. ఎస్ఐ వెంకటిరెడ్డి కథనం ప్రకారం చారకొండ మండల కేంద్రానికి చెందిన కొండపల్లి కృష్ణయ్య (33) డ్రిల్లింగ్ పనులు చేసుకొంటు భార్య పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. కృష్ణయ్య భార్య బోనాలపండుగకు తన తల్లిగారింటికి వెళ్లింది. ఆర్థిక ఇబ్బందులతో భాదపడుతున్న కృష్ణయ్య గత నెల 30న తన గుడిసెలో ఎవరు లేని సమయంలో మనస్తాపానికి గురై రాత్రి ఫ్యానుకు ఉరి వేస కొన్నాడు. గమనించిన చుట్టుపక్కవాళ్ళు చికిత్సకోసం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతు ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడికి భార్య కళావతి, ఇద్దరు కుమారులు. ఒక కూతురు ఉన్నారు. మృతుడి భార్య కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

## నేటి ప్రజావాణి రద్దు

**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రంగం యావత్తు క్షేత్రస్థాయిలో ఉండి వర్షం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలు తీసుకుంటున్నందున నేడు సోమవారం న జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల జిల్లా ప్రజలు ఈ సోమవారం ఫిర్యాదులను సమర్పించేందుకు నారాయణపేట జిల్లా కేంద్రానికి రావద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## అలుగు పారిన కొండ రెడ్డి పల్లి చెరువు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కురిసిన భారీ వర్షానికి సమీపంలోని కొండరెడ్డిపల్లి చెరువు ఆదివారం అలుగు పారింది. చెరువు వరద ఉధృతిని చూసెందుకు పట్టణ వాసులు, పిల్లలు కుటుంబ సమేతంగా పరుగులు తీశారు. అక్కడ ప్రత్యేకంగా పోలీస్ పారుతున్న ఆలుగు దగ్గరకు చెరువు లోకి ఎవరిని దిగకుండా పోలీస్ లు పహారకస్తూ భద్రత కల్పించారు.

## ఆశన్ పల్లి గ్రామంలో భారీ వర్షానికి కూలిన ఇళ్ళు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామానికి చెందిన సాకలి కృష్ణయ్య ,బసప్ప,పింజారి మైముద ఇళ్ళు రాత్రి కురిసిన భారీ వర్షానికి కూలిపోవడం జరిగిందని గ్రామస్తులు రవీందర్ రెడ్డి తెలిపారు ఇట్టి బీద కుటుంబాలను ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి వారిని ఆదుకోవాలని అయన డిమాండు చేశారు.

## జిల్లాలో విద్యాసంస్థలకు నేడు సెలవు



**నారాయణపేట మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా,అలాగే సోమవారం సైతం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల జిల్లాలోని ప్రభుత్వ,ప్రయివేటు అన్ని విద్యా సంస్థల యజమాన్యాలు సోమవారం విద్యాసంస్థలను తెరవవద్దని ఆమె ఆదేశించారు. జిల్లా యంత్రాంగం ఆదేశాలను కాదని ఎవరైనా విద్యాసంస్థలను తెరిచినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## నిండుకుండలా మారినా జయమ్మ చెరువు



నారాయణపేట మేజర్ న్యూస్: జిల్లాలో ఉన్న చెరువులలో అతిపెద్ద చెరువు పెరపళ్ళ జయమ్మ చెరువు జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న చెరువుకి ఎంతో ప్రాముఖ్యత ఉంది. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆదివారం జయమ్మ చెరువుకి భారీ నీరు చేరి నిండుకుండలా మారింది. చెరువు నిండిన ప్రతిసారి జయమ్మ కు పూజ చేయడం మొక్కులు తీర్చుకోవడం గ్రామస్తుల ఆనవాయితీగా వస్తుంది. యధావిధిగా ఈసారి కూడా చెరువు నిండడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ త్వరలోనే గ్రామస్తులంతా మాట్లాడుకుని చెరువుకి పూజ కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.

## జలదిగ్బంధంలో బైరంపల్లి గ్రామం



**మాగనూరు మేజర్ న్యూస్ :** గత రెండు రోజుల కర్ణాటకలో ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి మాగనూరు మండల పరిధిలోని బైరంపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆ గ్రామం తెలంగాణ రాష్ట్రానికి కర్ణాటక రాష్ట్రానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయని మరో రెండు రోజులు పాటు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో నిత్యవసర సరుకులకు ఎమర్జెన్సీలో హాస్పిటల్ లకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బైరంపల్లి వాగుకు బ్రిడ్జి నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# భారీ వర్షాలకు మండలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

**- జలదిగ్బంధంలో సిపూర్ గ్రామం...**
**- ఇంకా మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలీ**



**నర్వ మేజర్ న్యూస్:** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నర్వ మండల కేంద్రంలో వివిధ గ్రామాల రహదారులు నీట మునిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలకు చెరువులు నిండుకుండలా మారి అలుగులు పారుతున్నాయి. మండల తాసిల్దార్ మల్లారెడ్డి, మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిప్టి ఈ ఈ నైముద్దీన్, సయ్యద్, గిర్దవరి కృష్ణారెడ్డి, తదితరులు వివిధ గ్రామాలను సందర్శించి ఇంకా మూడు రోజుల వరకు భారీ నుంచి అతిభారి వర్షాలు కురిసే అవకాశం ఉందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జలదిగ్బంధంలో సిపూర్ గ్రామం: శనివారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు ప్రజలు గురి అయ్యారు. సిపూర్ కల్వాల్ రెండు గ్రామాల మధ్యన ఉన్న వాగు నిండుకుండలా ప్రవహిస్తున్నందున రాకపోకలకు ఇబ్బందిగా మారింది, సిపూరు గ్రామ ప్రజలు అత్యవసర సమయంలో వైద్యం గురించి అయినా వంట సామాగ్రి కైనా వెళ్లాలన్న నిత్యవసర సరుకులకు వెళ్లాలన్న కల్వాల్ మరియు మక్తల్ కైనా వాగు దాటి వెళ్లలేని పరిస్థితి ఉన్నదని సిపూర్ గ్రామ ప్రజలు వాపోయారు. ఇటు నర్వ మండలానికి వెళ్లాలన్న సిపూర్ రాయికోడు మధ్యలో ఉన్న కెనాల్ కింద ఉన్న రహదారి భూ చెరువు అలుగు పారి వెళ్లలేని పరిస్థితి ఉన్నదని తెలిపారు. ఏ చిన్న వర్షం వచ్చినా ఎటు వెళ్ళలేని పరిస్థితి, కోట్ల డబ్బులు మంజూరు చేసి కాంట్రాక్టర్లకు అప్పచెప్పిన లాభం లేకపోయిందినీ, కెనాల్ కింద ఉన్న రహదారిని సక్రమంగా నిర్మించలేక గవర్నమెంట్ నిధులను దుర్వినియోగం చేశారని ప్రజలు వాపోయారు. అటు కల్వాల్ గ్రామ మీద నుండి మక్తల్ నియోజకవర్గానికి వెళ్లలేక, ఇటు నర్వ మండల కేంద్రానికి వెళ్లలేక సిపూర్ గ్రామ ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గ్రహించి సిపూర్ కల్వాల్ మధ్యన ఉన్న వాగు వంతెనను 5 అడుగుల ఎత్తు పెంచాలని, మరియు రాయికోడు కెనాల్ కింద ఉన్న వంతెనను సక్రమంగా నిర్మించి సిపూర్ గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఆదుకుంటారని కోరారు.

# నది తీరా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి 1 లక్షా పై చిలుకు క్యూసెక్కుల నీరు విడుదల**
**- వాతావరణ శాఖ హెచ్చరికల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు**
**- విద్యుత్ స్తంభాలు, స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టరాదు.**
**- అత్యవసర సేవల కోసం 100 ఫోన్ చేసి సమాచారం అందించాలి. - ఎస్సై ఎస్.ఎం.నవీద్**




**కృష్ణ మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని కృష్ణ నదీ తీర ప్రాంతాల ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్ఎం. నవీద్ సూచించారు. ఆదివారం పత్రిక సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ఎగువ నుంచి ఆల్మట్టి ,నారాయణపూర్ జలాశయాల నుంచి 1 లక్ష పై చిలుకు క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణ నదికి విడుదల చేయటం వలన నది ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరద ప్రవహిస్తుండటంతో ఎవరు కూడా నదివైపు వెళ్ళకుండా ముఖ్యంగా నదిలో పుట్టిల ద్వారా ప్రయాణం చేసి ప్రమాదాల బారిన పడవద్దని హెచ్చరించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని, పశువుల కాపర్లు పశువులను మేతకు, నది వైపు తీసుకు వెళ్ళరాదని సూచించారు. ముఖ్యంగా యువకులు సరదా కోసం ఈతకు మరియు సెల్ఫీలు, వీడియోలు, రీల్స్ ,ఫోటోలంటూ నది దగ్గరకు వెళ్లవద్దని ఎస్సై హెచ్చరించారు. రానున్న మరో రెండు రోజుల్లో భారి నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మండల వ్యాప్తంగా ప్రజలు అప్రమత్తమై, శిథిలవస్థకు చేరిన మట్టి ఇళ్ళలో ఉన్నవారు ప్రమాదం పొంచి ఉంటే నివాసం ఉండొదని సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. నది తీరా ప్రాంతాల ప్రజలు చిన్నపిల్లలను నది వైపున వెళ్ళనియకుండా జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని, ప్రజలు ఎవరు విద్యుత్ స్తంభాలను, ఇంట్లో తడి చేతులతో స్విచ్ బోర్డులను తాకకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా రైతులు పంట పొలాల దగ్గర తడిసిన స్టార్టర్స్, ఫీజు బాక్స్ లను చేతులతో ముట్టరాదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్ని తెలిపారు. చేరువులు,వాగులు,వంకులు పొంగి ప్రవహిస్తుండటంతో ఎవరు దాటడానికి ప్రయత్నం చేసి ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హెచ్చరించారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకి రావద్దని అత్యవసర సేవల కోసం 100 కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించి సహాయం పొందాలన్నారు. మండలంలోని నది పరివాహక ప్రాంతాల ప్రజలందరూ నిరంతరం జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నవీద్ కోరారు.

## భారీ వర్షాల దృష్ట్యా మండలంలో తహసీల్దార్ సుడిగాలి పర్యటన



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలతో పాటు దేశయిపల్లి గ్రామంలో చేరువుకట్ట తెగిపోవడంతో అక్కడే దగ్గరుండి జేసిబితో తహసిల్దర్ మట్టి వేపించి సమస్యను పరిష్కరించారు అనంతరం వత్తుగుండ్ల ఓ కాలనిలో వరద ప్రవాహంతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఆ ఏరియాలో ఆ సమస్యను వెంటనే గ్రామ పంచాయతీ సెక్రటరీ సిబ్బందితో పరిష్కరించారు అంతేకాకుండా విట్లాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి గ్రామానికి చెందిన మాల లక్షమమ్మ కూలిపోయిన ఇంటినీ తహసీల్దార్ జయరాములు ఆర్ ఐ రాములు పరిశీలించారు.

## తీవ్ర విషాదం.. ఇంటి గోడకూలి తల్లి, కూతురు మృతి



**కొత్తపల్లి మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నారాయణపేట జిల్లా, కొత్తపల్లి మండలం ఎక్కమేడు గ్రామంలో విషాదం నెలకొంది. ఆదివారం తెల్లవారుజామున ఇల్లు కూలిన ఘటనలో తల్లి, కూతురు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమమ్మ (78) కు ముగ్గురు కూతుళ్లు, ఓ కుమారుడు ఉండగా అందరికీ వివాహాలు జరిగాయి. కుమారుడు, కోడలు మరో ఇంట్లో ఉంటుండగా హనుమమ్మ, భర్త చనిపోయిన తన రెండో కూతురు అంజులమ్మ (38) తో కలిసి తన ఇంట్లో నివాసం ఉంటుంది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆదివారం తెల్లవారుజామున ఇల్లు కూలిపోయింది. దీంతో నిద్రలో ఉన్న తల్లి కూతుళ్లు ఇద్దరు మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే తహసీల్దార్ అనిల్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. వర్షాలు భారీగా కురుస్తున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్, నవాబ్‌పేట
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్, మద్దూరు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757